**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం.. మా జన సముద్రం.. ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం.. అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 75 శుక్రవారం, జూన్ 14, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8



## కేంద్రం హెూంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ బాధ్యతలు

న్యూఢిల్లీ, జూన్ 13 : ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సంజయ్‌కు విద్యారణ్య భారతి స్వామిజీ ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో సహచర కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్, మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యేలు రాజాసింగ్, వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్, మాజీ ఎమ్మెల్యేలు మర్రి శశిధర్ రెడ్డి, సంకినేని వేంకటేశ్వర రావు, ఎన్వీఎసఎస్ ప్రభాకర్ తదితరులు బండి సంజయ్‌ను సత్కరించారు.

# రుణమాఫీకి రూ.25 వేల కోట్లు!

**పీఎం-కిసాన్ మార్గదర్శకాలనే పాటిస్తే కావాల్సిన మొత్తం**

**పంట రుణాలు తీసుకున్న 47 లక్షలమందికీ మాఫీ చేయాలంటే 35 వేల కోట్లు**

**పీఎం-కిసాన్ మార్గదర్శకాల అమలుతో అర్హులకు న్యాయం**

**సర్కారుపై ఆర్థిక భారం భారీగా తగ్గే అవకాశం ఉందని అంచనా**



హైదరాబాద్, జూన్ 13 : రుణమాఫీ పథకం అమలుకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి(పీఎం- కిసాన్) మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకుంటే ఎలా ఉంటుంది? అనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. రుణమాఫీకీ అవే మార్గదర్శకాలను పాటిస్తే ప్రభుత్వంపై ఆర్థిక భారం భారీగా తగ్గే అవకాశం ఉంది! రాష్ట్రంలో పంట రుణాలు తీసుకున్న మొత్తం 47 లక్షల మందికీ రూ.2 లక్షల దాకా రుణమాఫీ చేయాల్సి వస్తే.. రూ.35 వేల కోట్ల నిధులు అవసరమవుతాయని అధికారుల అంచనా. అదే పీఎం-కిసాన్ మార్గదర్శకాలను అమలు చేస్తే రూ.25 వేల కోట్లతో రుణమాఫీ పథకం పూర్తవుతుందనే అంచనాతో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో.. ఆ నిబంధనలతో అసలైన రైతులకు మేలు జరుగుతుందా? ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రతి రైతుకూ మేలు జరగాలంటే ఎలాంటి విధివిధానాలు ఉండాలి? అనే అంశంపై కసరత్తు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పీఎం- కిసాన్ పథకం మార్గదర్శకాలు కాస్త కఠినంగానే ఉన్నాయి. ఈ పథకం కింద మోదీ సర్కారు.. 5 ఎకరాల లోపు విస్తీర్ణం ఉండి, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న చిన్న, సన్నకారు రైతులకు ఏడాదికి రూ.6 వేల చొప్పున ఆర్థికసాయం అందిస్తోంది. అధిక ఆదాయాన్ని పొందుతూ ఆదాయపన్ను చెల్లించేవారిని, కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, రూ.10 వేలకు మించి పింఛన్ పొందుతున్న రిటైర్డ్ ఉద్యోగులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, జడ్పీ ఛైర్మన్లు తదితర కీలక పదవుల్లో ఉన్న ప్రజాప్రతినిధులను, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్ల, చార్టర్డ్ అకౌంటెంట్ల వంటి ప్రొఫెషనల్స్‌ను కేంద్ర ప్రభుత్వం ఈ పథకం నుంచి మినహాయించింది. నాలుగో తరగతి సిబ్బందిని మాత్రం అర్హులుగా చేర్చింది. 2018 డిసెంబరు నుంచి పీఎం-కిసాన్ పథకం కింద కేంద్రం ఇప్పటివరకూ 18 విడతలుగా నగదు బదిలీ చేసింది.



## కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

**ఢిల్లీలోని శాస్త్రి భవన్‌లో బాధ్యతల స్వీకరణ**

న్యూఢిల్లీ, జూన్ 13 : దేశంలో బొగ్గు ఉత్పత్తిని పెంచుతామని, ఖనిజాలను వెలికి తీసేందుకు కృషి చేస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఢిల్లీలోని శాస్త్రి భవన్‌లో గురువారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. దేశంలో పదేళ్ల క్రితం విద్యుత్ కొరత ఉండేదని, గడిచిన పదేళ్లలో ప్రధాని మోదీ ఆ సమస్యకు చెక్ పెట్టారని తెలిపారు. దీనికి ప్రధాన కారణం బొగ్గు ఉత్పత్తి పెరగడమేనని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఎంతో నమ్మకంతో రెండు శాఖలు అప్పగించారని, ఆయన నమ్మకాన్ని నిలబెట్టేలా పని చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, సతీశ్ చంద్ర దూబే, బండి సంజయ్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే రాజాసింగ్ పాల్గొన్నారు.



# 5 సంతకాల సంబరం

**సీఎంగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు.. తొలి రోజునే ఐదు కీలక హామీల అమలు**

**మెగా డీఎస్సీపైనే తొలి సంతకం.. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి నిర్ణయం**

**డిసెంబరు 31లోగా నియామక ప్రక్రియ పూర్తి ల్యాండ్ టైటిల్ చట్టంరద్దుపై రెండో సంతకం**

**పేదలకు పింఛను ఇక 4 వేలు.. వెయ్యి పెంచుతూ మూడో చేవ్రాలు**

**అన్న క్యాంటీన్లకు పునరుద్ధరణపై నాలుగో సంతకం.. స్కిల్ సెన్సెస్‌పై ఐదో సంతకం**

అమరావతి, జూన్ 13 : ఎన్నికల హామీల అమలుపై 'తొలి సంతకాల'తో చంద్రబాబు పాలన ప్రారంభమైంది. సంక్షేమం, ఉపాధి, ఉద్యోగం, వ్యవసాయం, నైపుణ్యం... ఈ ఐదు రంగాలకు సంబంధించిన ఫైళ్లపై ముఖ్యమంత్రి హెూదాలో చంద్రబాబు సంతకాలు పెట్టారు. సంబంధిత జీవోలను కూడా వెంటనే జారీ చేశారు. బుధవారం సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన... గురువారం వేద పండితుల ఆశీర్వచనాల మధ్య సచివాలయంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. సతీమణి భువనేశ్వరితో కలిసి తన చాంబర్‌లో అడుగుపెట్టారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఐదు కీలక హామీల అమలుపై నిర్ణయం తీసుకున్నారు. 16,347 ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేసేలా 'మెగా డీఎస్సీ'ని ప్రకటిస్తూ... ఆ ఫైలుపైనే చంద్రబాబు తొలి సంతకం చేశారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఒకేసారి ఇంత భారీ సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టడం ఇదే తొలిసారి. ఇక... జగన్ సర్కారు రైతుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించేలా చేసిన 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్' రద్దుపై చంద్రబాబు రెండో సంతకం చేశారు. రైతుల భూములను వివాదాస్పదం చేసి, కబ్జాదారులకు కోరలు తొడిగేలా రూపొందించిన ఈ చట్టాన్ని సమాధి చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ చట్టంలోని లోపాలు, లోటుపాట్లను ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు సవివరంగా చెప్పారు. తాము అధికారంలోకి వస్తే ఈ చట్టాన్ని రద్దు చేస్తూ రెండో సంతకం పెడతానని బహిరంగంగా ప్రకటించారు. ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకున్నారు.

## నిబ్బరంతో నిలబడదాం.. భవిత మనదే: వైఎస్ జగన్

**ఇలాంటి పరిస్థితుల్లోనూ ప్రత్యేక హెూదా అడగకుండా చంద్రబాబు పాపం చేశారు**

**ఆ పాపాలన్నీ పండే రోజు వస్తుంది**

**అసెంబ్లీలో ఏకైక ప్రతిపక్షమైన మనకు అవకాశం ఇస్తారా? అన్నది సందేహమే**

**శాసన మండలిలో మీ పాత్ర కీలకం**

**ప్రజల్లోనే ఉందాం.. ప్రజల కోసం పోరాడదాం**



అమరావతి: 'రాష్ట్రంలో ప్రస్తుతం టీడీపీ కూటమి ప్రభుత్వం హనీమూన్ కాలం నడుస్తోంది. వాళ్లకు కొంత సమయం ఇద్దాం. దాడులకు గురైన మన కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపి ఆత్మస్థైర్యంతో నిలబడదాం' అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. గురువారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 'శాసనసభలో ఇప్పుడు మన సంఖ్యా బలం పెద్దగా లేదు. ఆ సభలో గొంతు విప్పే అవకాశం మనకు రాకపోవచ్చు. మనల్ని గొంతు విప్పనివ్వకపోవచ్చు. కానీ శాసన మండలిలో మనకు బలం ఉంది. ప్రజల పక్షాన మీ పాత్ర మీరు సమర్థంగా పోషించాలి' అని ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. 'రాబోయే రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకి వెళ్లే కార్యక్రమాలు ముమ్మరం చేద్దాం. ప్రజల్లోనే ఉందాం. ప్రజలతో కలసి పోరాడే కార్యక్రమాలు చేపడదాం. గతంలో నేను ఏకంగా 14 నెలలు పాదయాత్ర చేశా. ఆ వయసు, సత్తువ నాకు ఈ రోజుకీ ఉన్నాయి' అని పేర్కొన్నారు.



## ఏపీ పూర్వవైభవానికి తొలి అడుగు

**సీఎం చంద్రబాబు సంతకాలపై పవన్ హర్షం**

**కూటమి హామీల అమలు మొదలైందని పోస్టు**

**బొకేలు, శాలువాలు తేవొద్దని నేతలకు వినతి**

అమరావతి, జూన్ 13 : ఎన్డీయే కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు మొదలైందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు. తన ఆనందాన్ని ఎక్స్ వేదికగా పంచుకున్న ఆయన, కూటమి హామీలపై సీఎం చంద్రబాబు సంతకాలు చేసిన అంశాన్ని పోస్టు చేశారు. '16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి మెగా డీఎస్సీ ఫైల్ మీద తొలి సంతకం. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తూ ఏపీ ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుపై రెండోసంతకం. సామాజిక పింఛన్లు రూ.4వేలకు పెంచుతూ మూడో సంతకం. అన్న క్యాంటీన్లు పునరుద్ధరిస్తూ నాలుగో సంతకం. యువతలో నైపుణ్యాలు గురించి వారికి బంగారు భవిష్యత్తు అందించేందుకు స్కిల్ సెన్సస‌పై ఐదో సంతకం చేశారు" అని ఎక్స్‌లో పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పాలన సాగుతుందని, రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు తొలి అడుగులుపడ్డాయని ఆనందం వ్యక్తం చేశారు. కాగా, ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రిగా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు తన హృదయపూర్వక కృతజ్ఞతలని పీఏసీ ఛైర్మన్, తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆయన కూడా ఎక్స్ వేదికగా స్పందించారు. జనసేన పార్టీనాయకులు, వీర మహిళలు, జన సైనికులు అంకితభావంతో, నిస్వార్థంతో క్షేత్రస్థాయిలో అండగా నిలిచి మరచిపోలేని ఫలితాన్ని అందించారని పేర్కొన్నారు. అలాగే, టీడీపీ, బీజేపీ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తెనాలి ప్రజల అమూల్యమైన ప్రోత్సాహానికి, అభిమానానికి ఎప్పుడూ రుణపడి ఉంటానని, మనమందరం రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములమేనని.. రాష్ట్ర సముజ్వల భవిష్యత్తు కోసం సమష్టిగా కృషి చేద్దామని పేర్కొన్నారు.



## బాలమల్లు కుటుంబాన్ని పరామర్శించనమాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

జన సముద్రం న్యూస్, కోహెడ, జూన్ 13, కోహెడ ప్రసాదరావు సిద్దిపేట జిల్లా కోహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ వేల్పుల బాలమల్లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ,సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ తో కలిసి పరామర్శించారు..ముందుగా బాలమల్లు గారికి నివాళులు అర్పించారు..అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ వేల్పుల బాలమల్లు కోహెడ ప్రాంతంలో ప్రజ సమస్యలపై 30 ఏళ్లుగా సుదీర్ఘంగా పోరాటాలు నిర్వహించారని,పార్టీ నిర్మాణం కోసం నిజాయితీగా,నిబద్ధతతో పని చేసారని,చిన్నతనం నుండే ఉద్యమాల వైపు ఆకర్షితులై నమ్ముకున్న సిద్ధాంతం కోసం అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు..ఆయన అకాల మరణం చాలా బాధాకరం అని,తాను లేకపోవడం పార్టీకి తీరని లోటని,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు..వారి కుటుంబానికి భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.. పరామర్శించిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్,జిల్లా కార్యవర్గ సభ్యులు కనుకుంట్ల శంకర్,కిష్టపురం లక్ష్మణ్,మండల కార్యదర్శి ముంజ గోపి,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్,బండారు లక్ష్మణ్,తాళ్లపల్లి ఎల్లయ్య,పార్టీ నాయకులు ఉన్నారు..

# రక్తదాన సేవా తత్పరుడు... కుమార్

## దైవం మనుష్య రూపేన అనడానికి చక్కని ఉదాహరణ గాలి పెల్లి కుమార్



జన సముద్రం న్యూస్ కరీంనగర్ జూన్ 13:ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ సామజిక సేవ కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తూ 49 సార్లు రక్త దానం చేసి 6000 మంది ప్రత్యేకంగా పరోక్షంగా ప్రాణాలను కాపాడిన రక్త దాత గాలిపెల్లి కుమార్. యువతకు స్ఫూర్తి ఆదర్శప్రాయుడు.కరీంనగర్ జిల్లా కరీంనగర్ మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన గాలి పెల్లి అంజమ్మ దుర్గయ్య ఏకైక కుమారుడు గాలి పెల్లి కుమార్ ప్రాప్తించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న పెద్ద మాటలను పెద్దల మాటలను కుమార్ అక్షర సత్యం చేసిన గాలి పెల్లిక అభినందనీయుడు ఆదర్శప్రాయుడు ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ సామాజిక సేవ కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్నాడు గాలి పెల్లి కుమార్ గారు ప్రాణపాస్థితిలో కొట్టుమిట్టాడుతున్న అనేకమందికి రక్తదానం చేస్తూ చేయిస్తూ తన మిత్రులతో తోటి వారితో చేస్తూ ఎందరో ప్రాణాలు నిలుపుతున్నడు ఇప్పటికీ 49 సార్లు రక్తదానం చేసిన ఏకైక వ్యక్తి గాలి పెల్లికి ఒక్క ఫోన్ కాలుతో ఎక్కడ ఉన్న రక్తదానం చేస్తూ ఇప్పటివరకు ప్రత్యక్షంగా పరోక్షంగా 6000 మందికి అర్హులకు ప్రాణాలు కాపాడారు రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ ప్రతి ఇంటిలో ఒక రక్తదానం తయారు చేసే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు 150 మందికి పైగా కోవిడ్ వాళ్లకు ప్లాస్మా అందించి ప్రాణాలు కాపాడారు చిరంజీవి ఆక్సిజన్ బ్యాంకు ద్వారా 150 మందికి ఉచితంగా ఆక్సిజన్ అందించి ప్రాణాలు కాపాడారు కుమార్ ప్రవేట్ సమయంలో కరీంనగర్లో అనేకమంది ఉన్నట్టులకు అన్నదానం చేయించి ఆకలి తీరుస్తున్న కుమార్



## గుడిసె వాసులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలి
## నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 13 ప్రభుత్వ భూములలో పేదలు వేసుకున్న గుడిసెలను క్రమబద్ధీకరించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ నియోజకవర్గ కార్యాలయం కొరవిలో జరిగిన గుడిసె వాసుల సమావేశ%శీ% లో పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా, ఇండ్లు మంజూరీ చేయక తీవ్ర నిర్లక్ష్యం చేయడం వల్ల తిర్లాపురం శివారులోని అసైన్డ్ భూమిని గుర్తించి సంవత్సరం క్రితం ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలచే గుడిసెలను వేయించడం జరిగిందని ఇట్టి భూమిలోని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే చేయించి అక్కడి ప్రజలకు కావలసిన మౌలిక సౌకర్యాలు కల్పించి, ప్రభుత్వ పట్టాలు ఇచ్చి,ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయించాలని కోరారు. సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న ,పోగుల శ్రీనివాస్ గౌడ్, కురియాల వీరన్న, సత్యనారాయణ, పద్మావతి, నాగమణి, మల్లమ్మ,, రుక్మిణి ,రజిత,మంగమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం నగరంలో ఐటీడీఏను ఏర్పాటు చేయాలి

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జూన్ 13 :- గురువారం రావినూతల గ్రామంలోనిర్వహించిన సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడతూ.... గిరిజనుల అభివృద్ధి కొరకు ఖమ్మం నగరంలో ఐటీడీఏను ఏర్పాటు చేయాలని, అనేక ప్రభుత్వాలు మారిన గిరిజన జీవన విధానంలో మార్పు రాలేదని, రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోయిందని, గిరిజనుల్లో పేదరికం దరిద్రం పెరగటానికి కారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి పంతు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీ అరికట్టాలి

## ఫీజుల నియంత్రణపై పాలకులకు చిత్తశుద్ధి లేదు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 13కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తెస్తా అని చెప్పి మరిచిపోయింది.పుట్టగొడుగుల్లా పెరుగుతున్న అనుమతులు లేని కార్పొరేట్ పాఠశాలలు.సి వై ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సురేష్ బాబు.కార్పొరేట్, ప్రయివేట్ స్కూల్స్ లో జరుగుతున్న దోపిడీని అరికట్టాలి అని ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం సి వై ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాలోత్ సురేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తొర్రూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశం సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ విద్యా శాఖ అధికారుల అలసత్వం వల్ల యాజ మాన్యాలు ఇష్టమొచ్చినట్లు ఫీజులు పెంచుకుంటూ పోతున్నారు. పెరిగే ఫీజులతో పేద విద్యార్థులకు చదువులు అందని ద్రాక్షలా మారింది. సౌకర్యాలు అంతంత మాత్రమే ఉన్నప్పటికీ ఫీజులు మాత్రం లక్షల్లో వసూలు చేస్తున్నారు.ఫీజుల నియంత్రణ పై పాలకులకు, అధికారులకు చిత్తశుద్ధి లేకపోవడంతో యాజమాన్యాలు ఫీజులు తమ ఇష్టారాజ్యాంగ పెంచుతున్నాయి. ఆరు నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజుల నియంత్రణ కు చట్టం తెస్తామని చెప్పినప్పటికీ ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు.రకరకాల పేర్లతో పుట్టుకొస్తున్న పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. అడ్మిషన్ మొదలు టై, బెల్టుల వరకు యాజమాన్యాలు నిర్ణయించిన ధర చెల్లించి కొనుగోలు చేయాల్సిందే వస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసి వారి ఆమోదంతోనే ఫీజులను పెంచాలి. కానీ రాష్ట్రంలో ఎక్కడా కూడా పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసిన దాతలు లేవు. ప్రతి పాఠశాలలో విశాలమైన ఆట స్థలం ఉండాలి. కానీ ఎక్కడా నిబంధనలు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. విద్యార్థులకు చదు వులు తప్ప ఆటలు ఆడించిన దాఖలాలు లేవు అని అన్నారు. తొర్రూరు మండల కేంద్రంలో అనుమతులు లేకుండా విచ్చలవిడిగా కార్పొరేట్ పాఠశాలలు నెలకొల్పుతున్నారని, దీనిపట్ల ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సి వై ఎస్ ఎస్ మండల నాయకులు ముఖేష్, నితిన్, జై వీర తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 13 తెలంగాణ రాష్ట్రంలో ఖరీఫ్ రైతాంగానికి అవసరమైన నాణ్యమైన విత్తనాలను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ప్రగతిశీల అఖిలభారత రైతు సంఘం ఏఐపికేస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చంద్రన్న అన్నారు.సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ లెనిన్ కు ప్రతినిధి బృందం వినతిపత్రం ఇచ్చింది. ఈ సందర్భంగా చంద్రన్న ప్రసంగిస్తూ రైతాంగానికి నాణ్యమైన విత్తనాలను అందించడంలో తగిన శ్రద్ధ రాష్ట్ర ప్రభుత్వం చూపలేదు అన్నారు. ఫలితంగా టన్నులకొద్దీ విత్తనాలు తనిఖీల్లో బయటపడ్డాయని పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన విత్తన కంపెనీలను నియంత్రించలేదని అన్నారు. విత్తనాల కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్ముతున్న విత్తన డీలర్స్, దళారీలు,అనధికార షాపుల యజమానులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని అన్నారు. నకిలీ విత్తనాలను అమ్మిన వారిపై పిడి యాక్ట్ లాంటి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చంద్రన్న డిమాండ్ చేశారు. రెండు లక్షల రైతాంగానికి వెంటనే అమలు చేసి కొత్త రుణాలు యుద్ధ ప్రాతిపదికను అందించాలని అన్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నియమం ప్రకారం వివిధ వాణిజ్య బ్యాంకులు రైతులకు 11%అప్పులు ఇవ్వాలన్నారు.ఆహార పంటలకు ఎకరాకు 30000,వాణిజ్య పంటలకు ఎకరాకు 50 వేల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని అన్నారు. రకరకాల కారణాలతో బ్యాంకులు రైతులకు అప్పులు ఈవ్వక అధిక వడ్డీకి ప్రైవేటు వ్యాపారుల దగ్గర తెచ్చుకుంటున్న రైతులు పంటలు సరిగా రాక అప్పులు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడటం వలసలు పోవడం లాంటి సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. రైతులకు సాగు కోసం అధిక వడ్డీలకు అప్పులు ఇస్తున్న వారిపై ఆర్ ఆర్ చట్టం ప్రయోగించాలని అన్నారు. విత్తన కుంభకోణాలను జ్యుడీషియల్ విచారణ జరిపి దోక్షులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రగతి శీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముల్కూరు జగ్గన్న,సిపిఐ (ఎంఎల్ )మాస్ మాస్ లైన్ ప్రజాపంద జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి లు మాట్లాడుతూ ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం రైతు పంటకు గిట్టుబాటు ధరలు నిర్ణయించి ముందే ప్రకటించాలని అన్నారు.గత ప్రభుత్వాలు స్వామినాథన్ కమిషన్ రిపోర్టును అమలు చేయలేమని చేతులెత్తేసిన విషయాన్ని రైతాంగం గమనించాలని నేటి పాలకులు ఎమ్మెస్ స్వామినాథన్ కమిషన్ రిపోర్ట్ పకడ్బందీగా అమలు చేయటం కోసం డిమాండ్ చేయాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాప0దా) జిల్లా నాయకులు లిముజంపల్లి వీరన్న బిల్లా కంటి సూర్యం తో పాటు అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఉమా గాని సత్యం, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి కె భాస్కర్ రెడ్డి,రైతు సంఘం జిల్లా నాయకులు పైండ్ల యాకయ్య,పల్లెల పాపారావు ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కందాల రంగయ్య,ఇరుగు అనిల్ తోపాటు దొడ్డ రాజు, ఆలకుంట్ల కొమరయ్య, తుపాకుల వెంకన్న,వీరబోయిన సైదులు,గుగులోతు బిక్ష%శీ% ఎండి మౌలానా,వీరన్న తదితరులు పాల్గొన్నారు. స్పందించిన అదనపు కలెక్టర్ మీ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీ ఇచ్చారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సన్మానించిన మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ

వెల్దండ,జూన్,14(జనసముద్రం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో వెల్దండ మండల నాయకులు మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్ మరియు ఎండి అలీలుద్దీన్ ముఖ్యమంత్రిని కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా భీమయ్య గౌడ్ మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు ఈ కార్యక్రమంలో బర్కత్ పల్లి ఉపసర్పంచ్ నరసింహ, శ్రీనివాస్ రెడ్డి,ఎండి అలీలూద్దీన్ తదితరులు పాల్గొన్నారు



## జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి జిల్లా పరిషత్తు 15 వ ఆర్థిక సంఘం,స్పెషల్ గ్రాంట్ మరియు స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ నిధుల నుండి మంజూరు కాబడిన పనులు,పెండింగ్ లో ఉన్న పనులు మరియు ప్రగతిలో ఉన్న పనులపై సమస్త మండల పరిషత్తు అభివృద్ధి అధికారులు మరియు పిఆర్ %డ% ఆర్డబ్ల్యూఎస్ శాఖకు సంబంధించిన మండల ఏఈ లతో సమీక్ష సమావేశము నిర్వహించి,అట్టి పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించినారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎన్ శోభారాణి,ఉపముఖ్య కార్య నిర్వహణ అధికారి డి విష్ణువర్ధన్ రెడ్డి,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మరియు మండల ఏఈ'లు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ అధికారుల ఎనలేని సేవలు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 13, విద్యుత్తు సరఫను పునర్దించేందుకు యుద్ధ పాతిపదికన చర్యలు తీసుకుంటున్న విద్యుత్ శాఖ అధికారులు ఈ క్రమంలో విద్యుత్ శాఖ అధికారుల కృషికి ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు గాలి వచ్చినా వర్షం వచ్చిన వరద వచ్చినా విధి నిర్వహణలో వారి వారే సాటి బాధ్యతతో విధులు నిర్వహిస్తూ తక్షణమే స్పందించి ప్రమాదాల భారీ నుండి ప్రజలను కాపాడుతున్నందుకు శభాష్ అంటున్న ప్రశంసలు ఈరోజు గాలి దుమారంతో కురిసిన భారీ వర్షానికి ఎంతోకాలంగా ఉన్న పురాతనమైన స్తంభాలు ఎక్కడ అక్కడ దాదాపుగా నేలకు ఒరిగిపోయాయి. సమాచారం తెలుసుకున్నది అధికారులు వెంటనే స్పందించి యుద్ధ పాతిపదికన పలు ప్రాంతాల్లో మరమ్మత్తులు నిర్వహిస్తున్నారు.విద్యుత్ స్తంభాలు వైర్ల కింద చెట్లు నాటడంతో చెట్లు తొలగించే పని పరిసర ప్రాంతాల్లో చెట్లు విద్యుత్ తీగల మీద పడి కరెంటు అంతరాయం కలుగుతుంది.ఈ రోజు సిపిఎస్ రోడ్లో చెట్లు ఇరిగిపడటమే కాకుండా స్తంభాలు సైతం నేలకొరిగాయి.. ఈ వార్తలు చూసిన ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేస్తే వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు.వెంటనే స్పందించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్న అధికారులు బాధ్యతగా వ్యవహరిస్తున్న తీరుకు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు



## భువనగిరిలో భోజన వసతి కల్పించాలి:బీడీఎఫ్

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరిలో ప్రజలకు రూ.5 భోజన వసతి కల్పించాలని గురువారం భువనగిరి డెవలప్మెంట్ ఫోరం సభ్యులు కోరుతున్నారు.పట్టణ ప్రజలకు కాకుండా జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజలకు గతంలో రూ.5కే భోజన వసతి సౌకర్యం ఉండేది అన్నారు.అనివార్య కారణాలతో మూతపడిన ఆ పథకాన్ని తిరిగి ప్రారంభించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కోరుతున్నారు.పేదవారికి రోజుకు ఒక పూట ఆకలి తీర్చిన వారవుతారని పేర్కొన్నారు.

# గుడుంబా స్థావారాలపై విరుచుకుపడ్డ పోలీసులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 13 మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాలమేరకుమహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్టావారాలపై పోలీసుల దాడులు 1,60,800 /- విలువ గల నాటు సారా స్వదినం,గుడుంబా బట్టీలు ధ్వంసం, 11,10,000/- విలువ గల పానకం ధ్వంసం, మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గుడుంబా సావ రాలపై దాడులు నిర్వహించారు.మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ నుండి అధికారులు సిబ్బంది కలసి గుడుంబా స్టావారాలపై దాడులు నిర్వహించారు.ఈ దాడులలో 42 కేసులు నమోదు చేయడం జరిగింది.అలాగే 1,60,800 రూపాయల విలువ చేసే 402 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, 11,10,000 రూపాయల విలువ చేసే 11100 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసినట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ పీ ఎస్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా జరిపిన ఈ దాడులలో అధికారులు మరియు సిబ్బంది కలిపి 142 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ మాట్లాడుతూ..... మహబూబాబాద్ జిల్లా పరిధిలో నాటు సారా స్థావరాలపై విస్తృత దాడులు నిర్వహించి 42 కేసులు నమోదు చేసి, 402 లీటర్ల నాటు సారా, 11100 లీటర్ల బెల్లం/ చెక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. గుడుంబా స్థావరాలకు చోటు లేదని ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన కఠినమైన



చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పటిక బెల్లం అక్రమ రవాణా పైన ద్రుష్టి పెట్టాలని అన్నారు.గుడుంబా వాళ్ళ జరిగే నష్టాలని అన్ని గ్రామంలో ప్రజలకు తయారీదారులకు అవగాహనా కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ రైడ్స్ లో పాల్గొన్న అధికారులకు సిబ్బందికి ఎస్పీ అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ కౌశిక్ రెడ్డిని విమర్శించే స్థాయి ప్రణవ్ ది కాదు

### ఫ్లై యాష్ స్కామ్ లో మంత్రి ఎందుకు స్పందించడం లేదు

### అవినీతి పనులకు సహకరించే కాంగ్రెస్ పార్టీ

### నాయకులను ఊళ్ళల్లో తిరగనివ్వం

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ జూన్ 13:హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ ని విమర్శించే స్థాయి ప్రణవ్ కి లేదని బీఆర్ఎస్ సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ లోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వారం రోజులుగా ఫ్లై యాష్ స్కాం గురించి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి కనుసన్నలోనే స్కామ్ జరుగుతుంది అని ఆధారలతో నిరూపిస్తే ఇప్పటివరకు మంత్రి ఎందుకు స్పందించడం లేదని ఆయన అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఫ్లై యాష్ ను రామగుండం నుంచి ఖమ్మం కి తరలిస్తూ కోట్లు గడిస్తున్నారని ఇందులో కాంగ్రెస్ ఎమ్మెల్యేల తో పాటు మంత్రికి కూడా ముడుపులు అందుతున్నాయని అన్నారు. నిబంధనలకు లోబడి యాష్ తరలిస్తే తమకి ఇబ్బంది లేదని ఎమ్మెల్యే చెప్పినప్పటికీ హుజరాబాద్ మార్గం గుండా కాకుండా హుస్నాబాద్ నుంచి ఫ్లై యాష్ తరలించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన అన్నారు. హుజురాబాద్ ప్రజల ఓట్లతోటి గెలిచిన



ఎమ్మెల్యే హుజురాబాద్ ప్రజలు సమస్యలపై స్పందిస్తుంటే ఎమ్మెల్యేను అడ్డుకుంటామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. సొంత ఊర్లో మెజారిటీ తీసుకురాని ప్రణవ్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని రోడ్లమీద తిరుగనివ్వమని చెబుతున్న కాంగ్రెస్ నాయకులను అవినీతిపరులకు సహకరిస్తే మిమ్మల్ని తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడూరు ప్రతాప్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇరుమళ్ళ సురేందర్ రెడ్డి, అనిల్ యాదవ్, కొండ నరేష్, మిడిదొడ్డి అశోక్, మాజీ సర్పంచులు మిడిదొడ్డి ఎల్లయ్య, కన్నబోయిన తిరుపతి, సతీష్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత:జడ్జి మాధవిలత

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి కోర్టు హాల్లో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు సూచనల మేరకు నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.రాజ్యాంగం బాలలకు కల్పించిన హక్కులను అమలు చేసేందుకు ప్రభుత్వశాఖలు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలన్నారు.



## మురుగు కాలువకు మరమ్మత్తులు చేపట్టాలి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరిలోని అర్బన్ కాలనీ ఫేస్ 2లో మురుగు కాలువ సమస్య పట్టిపీడిస్తోందని గురువారం కాలనీవాసులన్నారు.ఏళ్ల తరబడి సమస్య పరిష్కారానికి నోచుకోక పోవడంతో సుమారు 100 ఇళ్ల యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత కాలువ అడుగుభాగం శిథిలావస్థకు చేరుకుంది.మురుగునీరు పారకుండా కాలువలో నిలిచి దుర్వాసన వెదజల్లుతుందని కాలనీవాసులు భువనగిరి మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు.వారు తగిన చర్యలు చేపడతామన్నారు.




## వన్ కళ్యాణ్ అంటేనే నిజాయితీ:జనసేన నాయకులు రమేష్

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరిలో జనసేన ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ ఏపీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అంటేనే నిజాయితీ,ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అని అన్నారు.నోటు పుస్తకాలు పంపిణీ చేసినందుకుగాను విద్యార్థులు మంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు.సహాయ సహకారాలు అందించడానికి జనసేన పార్టీ ఎప్పుడు ముందుంటుందన్నారు.

## గిరిజన ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలి

### నేరేడుగొమ్ము ఎమ్ పి పి బిక్కునాయక్



జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్:13 దేవరకొండ నియోజకవర్గంలో గిరిజనులు ఎక్కువ శాతం ఉన్న దేవరకొండ ప్రాంతానికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఎస్ఎల్బిసి పూర్తి కావాలన్నా బాలు నాయక్కి మంత్రి పదవి ఇవ్వాలని విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గంలో గిరిజన తెగలకు చెందిన కోయ సామాజిక వర్గానికి చెందిన లంబాడి సామాజిక వర్గానికి చెందిన గిరిజనులు ఎక్కువ శాతం ఉన్నారు. కావున లంబాడి సామాజిక వర్గానికి మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని కోరారు ఎమ్ పి పి బిక్కునాయక్ కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రజా సేవకుడిగా పనిచేసి మాజీ ఎమ్మెల్యేగా నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్గా శాసనసభ ఎన్నికల్లోచెందిన ఎమ్మెల్యే బాలు నాయక్కి రాబోయే మంత్రి విస్తారణ లో చోటు కల్పించాలి. అని బిక్కు నాయక్ కొరారు.

## దెందుకూరు పీ ఏ సీ యస్ చైర్మన్ మరియు సర్పంచ్ దంపతులకు

### వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు దెందుకూరు గ్రామం



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 13ఈరోజు వివాహ వేడుకలు జరుపుకుంటున్న దెందుకూరు పీ ఏ సీ యస్ ఛైర్మన్ మరియు సర్పంచ్,కోట వెంకటకృష్ణ విజయశాంతి గార్ల కు పలువురు కాంగ్రెస్స్ జిల్లా మండల ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ క్రమంలో లో వారు దెందుకూరు గ్రామం లోని ఎన్నో సంవత్సరాలు గా అనేకమైన సేవలు చేశారు ముఖ్యంగా గ్రామం లోని అనేక వీధులను సీసీ రోడ్లను కల్వర్టు లను గుడి బడి వైద్యశాలలు నిర్మాణం చేశారు ప్రతీ రైతు సాధనకు తనవంతు ప్రత్యక్ష పరోక్ష సహాయ సహకారాలు అందించారు అభివృద్ధి లో సాటి గ్రామాల్లో పోటీపడుతూ సొంత నిదులతో సేవలు అందించారు అంతే కాకుండా ఆపన్న హస్తం లా ప్రతీ పేద కుటుంబంలో పెద్దన్న లా చేయూతనిచ్చి ఆదుకున్నారు, కరోనా మొదటి రెండవ వేవ్ లోనూ గ్రామంలో ప్రతి ఒక్కరికీ వైద్యాధికారుల సమక్షంలో సేవలందించారు, గతం లో ఎన్నడూ లేని విధంగా అద్భుతమైన పాలనను దెందుకూరు గ్రామానికి అందించారు, దెందుకూరు గ్రామ ప్రజా సేవస్సుకు అంకితమైన దంపతుల ఇద్దరికీ గ్రామ ప్రజలు అందరూ వివాహ శుభాకాంక్షలు ఎంతో ప్రేమగా తెలియజేశారు.



## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు

### శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్:13వరంగల్, ఖమ్మం,నల్గొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన తీన్మార్ మల్లన్నకు నేడు హైద్రాబాద్ శాసన మండలిలో ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఎమ్మెల్యేలలు,నూతనంగా ఎన్నికైన ఎంపీ తో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, హార్థిక శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్పేపర్ బాయ్ నుండి ఎమ్మెల్సీ దాక సాగించిన నీ ప్రయాణం సర్కార్ బడిలోనే సాగించిన విద్యాభ్యాసం.బతుకు కష్టాలను అనుభవించిన బాల్యం ఈ రోజు ఓ అద్భుత అవకాశం కాంగ్రెస్ పార్టీ అందించింది .పదేళ్ల అలుపెరుగని పోరాటం అవినీతి ప్రభుత్వాల కోటలు బద్దలు కొట్టిన సాహసం .ఉక్కు సంకెళ్లు జైలు గోడల్లో నిర్బంధించిన చెక్కు చెదరనీ మొండి ధైర్యం .ప్రతి క్షణం ప్రజల కోసం పరితపించే గొంతు .ఈ చట్టసభలో అడుగుపెడుతునందుకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.

## నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న పెద్దలు మిత్రుడు మక్కెన

### నాగేశ్వరరావు గారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూన్ 13, జర్నలిజం అంటే సాధారణ విషయం కాదు. ముఖ్యంగా రిపోర్టింగ్ పెను సవాళ్లతో కూడుకున్న ఓ క్లిష్టమైన బాధ్యత. రిపోర్టింగ్ చేసే వ్యక్తి.. కాళ్లకు చక్రాలు కట్టుకుని అక్కడికీ ఇక్కడికీ పరిగెత్తుతూ ఉండాలి. రాముడి ఉంగరంతో సీత దగ్గరకు వెళ్లిన హనుమంతుడిలా.. మనం చెప్పాలనుకున్న విషయాన్ని సూటిగా సుత్తి లేకుండా చెప్పాలి. ప్రమాదం అని తెలిసినా అడుగు ముందుకు వేయాలి. జనానికి నచ్చేలా వారు మెచ్చేలా సమాచారాన్ని అందజేయాలి. ఇంత రిస్క్ ఉన్న ఈ ఫీల్డులో ది బెస్ట్ అనిపించుకోవటం చాలా కష్టం. కానీ, చాలా కొద్ది మంది మాత్రమే ఈ కష్టాన్ని తమ ప్యాషన్తో ఇష్టంగా మార్చేస్తున్నారు అలాంటి వారిలో సీనియర్ జర్నలిస్ట్ మక్కెన ఒకరు.విశాలాంధ్ర, టీవీ9లో రిపోర్టర్ గా కెరీర్ స్టార్ట్ చేసిన మక్కెన తర్వాతకాలంలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక మూడేళ్ల క్రితం రిపోర్టర్గా హెచ్ ఎం టీవీలో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. సంస్థలో తన ప్రయాణం మొదలైన తొలినాటి నుంచి నేటి వరకు నిరంతరం శ్రమిస్తూ.. ప్రజలకోసం, నిష్పక్షపాతంగా పనిచేస్తూ మీడియాలో ఫైర్ బ్రాండ్గా గుర్తింపు దక్కించుకున్నారు.ఆయన్ను చూసి ఎన్నో వందల మంది జర్నలిజం వైపు అడుగులు వేశారు, అలాంటి మక్కెన కు పద్మశ్రీ ఇవ్వాలని రెండు తెలుగు రాష్ట్రాల ఆయన అభిమానులు ముక్త కంఠంతో కోరుకుంటున్నారు మక్కెన తాను రిపోర్టింగ్ చేసే అంశాల్లో అవేర్నెస్, ఎడ్యుకేషన్తో పాటుఎంటర్టైన్మెంట్ను కూడా జోడించి జర్నలిజంలో ఓ కొత్త ఒరవడిని తీసుకువచ్చారు. రిపోర్టర్గా అన్ని విషయాలను.. అత్యంత వేగంగా ప్రజలకు చేరవేయటం మొదలుపెట్టారు. ముఖ్యంగా డిజిటల్ మీడియా రాజ్యం ఏలుతున్న ఈ కాలంలో ఆయనకు హెచ్ ఎమ్ టీవీ లాంటి ఓ జెయింట్ ప్లాట్ ఫాం అవ్వటంతో రిపోర్టర్గా మరింత దూసుకుపోయారు. సమాజంలో ఉండే సమస్యలను ధైర్యంగా ప్రశ్నించటమే కాక, మానవతా కోణంలో మంచి కార్యక్రమాలను కవర్ చేయటంలోనూ మక్కెన కు సాటిలేరు. ఈ కారణంగానే రెండు తెలుగు రాష్ట్రాల్లో నేడు మక్కెన అంటే తెలియని వారు ఉండరేమో అనడం లో సందేహం లేదు



## ఇండోర్ స్టేడియం స్థలాన్ని కాపాడాలని మాయ దశరథ వినతి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరిలోని ఇండోర్ స్టేడియం అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని బిజెపి భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరాం ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ డీఈ కి వినతి పత్రం అందజేశారు.వెంటనే 3.10 ఎకరాల భూమి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం పనులను సంబంధించిన టెండర్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,మేడి కోటేష్ పాల్గొన్నారు.



## మహిళను బావిలోకి నెట్టి పరారైన యువకుడు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరికి చెందిన ఓ మహిళను యువకుడు బావిలోకి నెట్టిగా ఆమె మృతి చెందింది.అనంతరం నిందితుడు పరారయ్యాడు.ఈ ఘటన మోత్కూర్ లో జరిగింది.టాటా ఏసీ డ్రైవర్ మాకోళ్ల చిన్న నరసయ్య, కవితకు మధ్య వివాహేతర సంబంధమే ఈ ఘటనకు దారితీసిందని స్థానికులు తెలిపారు.మృతురాలి బంధువు కొంగరి మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డు 2024

### అందుకున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ దాసరి రుణాదేవి

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్:13 దేవరకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ వాసి అయినా దాసరి రుణాదేవి జూన్ 10 వ తేదీన మహారాష్ట్రలోని పూణే నిర్వహించిన బహుజన వెస్టర్న్ రైటర్స్ నాలుగవ సమావేశం సందర్భంగా వెస్ట్రన్ ఇండియన్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ వారు అందించేటటువంటి అవార్డులలో భాగంగా జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ గారి చేతుల మీద హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ దాసరి రుణాదేవి బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డును వారి చేతుల మీద అందుకున్నారు. గత 20 సంవత్సరాలుగా వృత్తినిత్య సామాజిక సేవ చేసినందుకు గాని అవార్డును గుర్తించి అందించారు.అవార్డును సెలెక్ట్ చేసినటువంటి సెలక్షన్ రాష్ట్ర కమిటీ మెంబెర్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కాన్ఫరెన్స్ లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరైనారు అని తెలిపారు. బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నేను మరింత ఉత్సాహంతో సమాజక ఉద్యమాలలో పాల్గొని ప్రజలకు చేరువై అన్ని వర్గాలను కలుపుకొని పోయి సేవ చేశానని తెలిపారు.



## ధరణి లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి:: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్.13గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ సంబంధిత మండల తహసీల్దార్ లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలకై ధరణిలో వివిధ స్టేజీ లలో పెండింగ్ లో ఉన్న ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అన్నారు. వివిధ మాడ్యులల్లో ఉన్న పెండింగ్ రిపోర్టులను పరిశీలించి సంబంధిత నివేదికలు అందజేయాలని, పరిష్కారానికి ఆస్కారం ఉన్న పెండింగ్ సమస్యలను త్వరగా పూర్తి చేయాలని అదేవిధంగా పరిష్కారం కాని వాటి నివేదికలను అందించాలన్నారు. అదే విధంగా తహశీల్దార్ కార్యాలయాల ద్వారా జారీ చేసే సర్టిఫికెట్లను జాప్యం లేకుండా త్వరగా ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో తొర్రూరు ఆర్డీఓ నరసింహరావు, వివిధ మండలాల తహశీల్దార్ లు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలను బేఖాతరు చేస్తున్న డీఈవో, ఎంఈఓ.

### సంవత్సరాలుగా తెరుచుకోని సర్కారుబడులు.

### అధ్వాన్న స్థితిలో సర్కారు బడులు.

జనసముద్రం జమ్మికుంట (టౌన్)న్యూస్ ప్రతినిధి: 13 జూన్ కరీంనగర్ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం పరిధిలోగల జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలలో గత కొన్ని సంవత్సరాలుగా సర్కార్ బడులు మూతపడే ఉన్నాయని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం.రాజయ్య మాట్లాడుతూ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలను కరీంనగర్ డీఈఓ జనార్ధన్ రావు, జమ్మికుంట ఇన్ ఛార్జీ ఎంఈఓ విడుపు శ్రీనివాస్ లు బేఖాతరు చేస్తూనే ఉన్నారు.వివరాల్లోకి వెళితే జమ్మికుంట మండలంలోని ప్రాథమిక పాఠశాల గంద్రపల్లి, ప్రాథమిక పాఠశాల మొల్లపల్లి, ప్రాథమిక పాఠశాల ఎడ్లపల్లి తో పాటుగా ఇల్లంతకుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టేకుర్తి పాఠశాలలు గత కొన్ని సంవత్సరాలుగా మూతబడి ఉన్నాయి.అద్వాన్న స్థితిలో పాఠశాలలు ఉండడం గమనార్హం. ఈ విద్యా సంవత్సరం 2024-25 లో జూన్ 12 నుండి పాఠశాలలు ప్రారంభమైన విషయం విధితమే.పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు ఉచిత విద్య అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంటే అందుకు భిన్నంగా విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్నారు.ఈ విద్యా సంవత్సరంలో తప్పకుండా మూత బడిన పాఠశాలలను తెరవాలని ఇటీవలనే ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేయడం ద్వారా కొన్ని పాఠశాలలు జూన్ 12న తెరుచుకున్నాయి.కానీ ఈ పాఠశాలలు (మొళ్ళపల్లి, గంద్రపల్లి, ఎడ్లపల్లి, టేకుర్తి) పాఠశాలల వైపు విద్యాశాఖ అధికారులు తిరిగి చూసినా దాఖలాలు లేవు.గత విద్యా సంవత్సరం (2023- 24) లో టేకుర్తి ఉన్నత పాఠశాలకు చెందిన ఒక ఉపాధ్యాయుడిని మరో పాఠశాలకు డిప్యూటేషన్ పేరుతో పంపించడం జరిగింది.ప్రస్తుత విద్యా సంవత్సరం (2024-25) లో టేకుర్తి ఉన్నత పాఠశాలలోనే సదరు ఉపాధ్యాయుడిని కొనసాగేటట్లుగా విద్యాశాఖ అధికారులు గైకొని పాఠశాలను కొనసాగించాలి. ఏకోపాధ్యాయ పాఠశాలలతోనైనా ప్రారంభిస్తామని కూడా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.తప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలుగజేసుకొని తక్షణమే స్పందించి మూతపడ్డ పాఠశాలలను తెరవాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాం. రాజయ్య కోరారు.

## ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న ప్రమాణ స్వీకారం

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.13)



జనసముద్రం న్యూస్ ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో (తీన్మార్ మల్లన్న) చింతపండు నవీన్ కుమార్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించారు .ఈ సందర్భంగా హైదరాబాదులోని శాసన మండలిలో గురువారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## యాదాద్రి క్షేత్రంలో వైభవంగా నిత్య కళ్యాణం

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.13)జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు.ఆలయంలోని మహా మండపంలో గురువారం స్వామివారిని అమ్మవార్లను నూతన వస్త్రాలు,పూలతో అలంకరించి,వేద మంత్ర పారాయణంలో ఉదయం 10 గంటల నుంచి మొదలుకొని సుమారు రెండు గంటల పాటు శ్రీవారి కల్యాణ తంతు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు,వడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

## దోమలు కాటు నుండి మనం రక్షించుకుందాం.. అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు వెల్లడి

జన సముద్రం న్యూస్ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 13.కీటకాలన్నిటిలో దోమ అత్యంత ప్రమాదకరమైన కీటకమని అది మన రక్తాన్నే తాగి, మనకు ప్రాణాంతకమైన అంటువ్యాధులను మలేరియా, డెంగ్యూ మొదలుగు జ్వరాలను సంక్రమింప చేసే చిన్న కీటకమని దోమల నిర్మూలన ప్రజలు సామాజిక బాధ్యతగా భావించాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు సూచించారు" మలేరియా వ్యతిరేక మాసోత్సవ "కార్యక్రమంలో భాగంగా స్థానిక దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో మలేరియా జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, మనకు ఎక్కువగా హాని చేసే మలేరియా దోమ డెంగ్యూ దోమలు మన గృహాల్లో ఉండే మంచినీటి నిల్వ ప్రాంతాలైన తొట్టెలు, డ్రమ్ములు, వాడేసిన టైర్లు వాడేసిన కొబ్బరి బొండాలు, రుబ్బురోలు, పూల కుండలు, ఫ్లవర్ వాజ్ లు మొదలు స్థలాల్లో పెరుగుతాయి కాబట్టి వారానికి ఒకసారి కడిగి ఆరబెట్టుకోవాలని వర్షం నీరు నిల్వ లేకుండా చదును చేసుకోవాలని, దోమకాటు నుండి సంరక్షించుకోవాలి, వర్షాకాలంలో జ్వరాలు విజృంభించే అవకాశం ఉంది కాబట్టి జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా స్థానిక హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ సందర్శించాలని అక్కడ డెంగ్యూ,మలేరియా పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని ఇవే కాకుండా ప్రాథమిక ఆరోగ్యంద్రాలో 63 రకాల రక్త మూత్ర పరీక్షలు నిర్వహిస్తారు కాబట్టి ప్రతి ఒక్కరు ప్రభుత్వ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు ఈ




కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ హరిబాబు ,పద్మావతి MLHP - ప్రవల్లిక నాగలక్ష్మి హెల్త్అసిస్టెంట్స్ ఎం శ్రీనివాసరావు, సురేష్ ఆరోగ్య కార్యకర్తలు సరిత, శారా ఆశ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తక్షణమే పట్టాదార్ పాస్ బుక్కులు మంజూరు చేయాలి - ఏపీ గిరిజన సంఘం

**తాతల కాలం నాటి నుండి సాగు చేస్తున్న భూములకు పట్టాల మంజూరు చేయాలి.**

**గత వైసిపి ప్రభుత్వం సర్వే చేసి నిలుపుదల చేసిన హక్కుదారుల జాబితాను విడుదల చేయాలి.**

జనసముద్రం న్యూస్. పాచిపెంట మండలం. తేదీ : 13 జూన్ 2024. కుడుమూరు రెవిన్యూ సర్వేనెంబర్ 48 లో 782 ఎకరాల్లో సాగు చేస్తున్నటువంటి ప్రభుత్వ భూములకు సాగు పట్టాలు వెంటనే మంజూరు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పాచిపెంట మండల రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం సీనియర్ నాయకులు కుడుమూరు భూ పోరాట కమిటీ కన్వీనర్ సూకురు అప్పలస్వామి మాట్లాడుతూ తాతల కాలం నుండి సాగు చేస్తున్న గిరిజనుల భూములకు నేటికీ హక్కులు కల్పించకుండా సర్వేలు చేసి రెండు సంవత్సరాలు అయినా కాలయాపన చేస్తున్నారని సర్వేలు చేసి ఆరు నెలల్లో పట్టాలు ఇస్తామని చెప్పి గత జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఇప్పటి ప్రభుత్వమైనా హక్కులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. అప్పుడు మొకాసాదారులు పేరుతో ఇబ్బందులు కలుగజేసే సందర్భాల్లో పోరాటం చేస్తే ఇప్పుడు రెవెన్యూ అధికారులే సాగు చేయొద్దు దుక్కులు వేయకండి, పంటలు వేయొద్దని అడ్డుకోవడం సరైంది కాదని దీనిపైన అధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మా గిరిజన కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం



పాచిపెంట తహసిల్దార్ పి.బాల కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సి.పి.ఎం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ హక్కుల వివరాలు బయట పెట్టకుండా గిరిజనులను మోసం చేయడం ఎంతవరకు సబమని ఇప్పటికైనా తొందరగా సర్వే వివరాలను బహిర్గతం చేసి గిరిజనులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని లేదంటే పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు. తహసిల్దార్ పి.బాల మాట్లాడుతూ పూర్తిస్థాయి వివరాలను తెలుసుకొని గిరిజనులకు న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట కమిటీ నాయకులు కళ్యాణ్, శ్రీను, ఎర్రయ్య, తాడియ్య, భీమారావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు



## ఏపీ సి ఎం గా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు.

### అనందోత్సవాల్లో నందమూరి అభిమానులు.

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :13దేవరకొండ పట్టణం లో నందమూరి అభిమానులు తెలుగు దేశం స్థాపించిన నాటి నుంచి నేటి వరకు నందమూరి పై అభిమానం తగ్గని నాయకులు తెలుగు దేశం విజయం తో ఆనందం వ్యక్తం చేశారు. నందమూరి అభిమానులు గెలుపుపై బాణసంచా కాల్చి స్వీట్లు పంచుతు ఆనందంలో మునిగి పోయారు. నాయకులు మారిన పార్టీలు మారిన నందమూరి అభిమానులు ఎన్నటికీ మారబోరు అని, నందమూరి తారక రామారావు వారి కుటుంబం ఎప్పుడు మ గుండెల్లోనే ఉంటారు అని నందమూరి అభిమానులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల మురళి , చింతల వాసూ , నీల సుమన్ , టీ ఎన్ ఎస్ ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జి జర్పుల జగన్ నాయక్ , గార్లపాటి శ్రీనివాస్ , బ్రహ్మచారి , కండే సత్యం , దొడ్డి శ్రీను , పురుషోత్తం , రాజ శేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి విజయోత్సవ ర్యాలీ



జనసముద్రంన్యూస్, జూన్ 13, పల్నాడు జిల్లా, మాచర్ల నియో జకవర్గం, మాచర్ల, కారంపూడి.మాచర్ల ఎమ్మెల్యేగా గెలుపొంది మొట్టమొదటిసారిగా నియోజకవర్గానికి విచ్చే యుచున్న జూలకంటి బ్రహ్మారెడ్డి విజయోత్సవ ర్యాలీ 15.6 . 2024 అనగా శనివారం ఉదయం 10 గం.లకు కారంపూడి మండలం పేటసన్నెగండ్ల ఆంజనేయస్వామి గుడి దగ్గరి నుంచి ప్రారంభమై మాచర్ల వరకు భారీ ర్యాలీ జరగనున్నట్లు టిడిపి శ్రేణులు తెలిపాయి. ఈ విజయోత్సవ ర్యాలీలో నియోజకవర్గ ,కార్యకర్తలు, అభిమానులు ,ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు .



## జనంలోకి జగన్.. యాత్రకు సిద్ధం వైసీపీ అధినేత జగన్ కీలక నిర్ణయం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 13 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా లోని వైసీపీ పార్టీలో ముఖ్య సమాచారం.. ఎన్నికల్లో ఓటమి తరువాత జగన్ వరుసగా పార్టీ నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.కొత్త ప్రభుత్వం కొలువు తీరటంతో జగన్ తన "కార్యాచరణ" సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు జిల్లాల పర్యటనలకు వెళ్లాలని జగన్ నిర్ణయించినట్లు సమాచారం. పార్టీ ముఖ్య నేతలు ఈ మేరకు షెడ్యూల్ ఖరారు కానుంది... రెండు లక్ష్యాలతో జగన్ జిల్లాల పర్యటనలు ఉంటాయని పార్టీ నేతలు చెబుతున్నారు. ఇక..జగన్ వచ్చే వారం జిల్లాల పర్యటనలు ఉంటాయని పార్టీ నేతలు చెబుతున్నారు...ఏ జిల్లాల నుండి మొదలెట్టి ఏ జిల్లాలో ముగింపు చేస్తాడు తెలియాల్సి ఉంది...



## పిడుగుపాటుకు గీత కార్మికుడు మృతి

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జూన్ 13 :- పిడుగుపాటుకు గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మోటమర్రి గ్రామానికి చెందిన చిట్టి మోదు విష్ణు(42) గురువారం సాయంత్రం వృత్తిరీత్యా తాటి చెట్టు ఎక్కడానికి వెళ్లాడు. విష్ణు తాటి చెట్టు ఎక్కుతుండగా ఒక్కసారిగా ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో వచ్చిన భారీ వర్షానికి తాటి చెట్టు పై పిడుగు పడి మరణించాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విష్ణు మరణ వార్త విన్న కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. విష్ణు మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు విష్ణు కుటుంబానికి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## 96 క్వింటాల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత.... జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్

జనసముద్రం : జూన్ 13 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )పెద్దపల్లి జిల్లాలో గురువారం పౌర సరఫరాల శాఖ టాస్క్ ఫోర్స్ బృందం నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో 96 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం నిల్వలు పట్టుకోవడం జరిగిందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ సుల్తానాబాద్ మండలంలోని గట్టెపల్లి రేషన్ దుకాణాలను, ఐతరాజుపల్లి ఓపెన్ ఎరియా నందు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి గ్రామంలోని రేషన్ షాపు తనిఖీచేసినప్పుడు 52.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఎక్కువగా రేషన్ షాప్ నిల్వలలో గుర్తించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా సుల్తానాబాద్ మండలం ఐతారాజుపల్లి వద్ద ఓపెన్ ఏరియాలో 43.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం గుర్తించామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వుల ప్రకారం వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందనీ, ఎవరైనా రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోబడ తాయని డిసిఎస్ఓ హెచ్చరించారు. ఈ తనిఖీలలో సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.



## ముఖ్యమంత్రివర్యులుతో.. ఎమ్మెల్యే అరవ శ్రీధర్.. ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి.. శ్రీవారిని దర్శించుకోవడం

## ఆ మహనీయుడుతో కలిసి, శ్రీవారిని దర్శించుకోవడం ఎన్నో జన్మల పుణ్యం అంటున్న "ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్"

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 13 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, రైల్వే కోడూర్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా భువనేశ్వరి, నారా లోకేష్, నారా బ్రాహ్మణి, తన ఇంటి ఇల వేల్పు అయినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగినది, ఈ సందర్భంగా ముక్కారూపానంద రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకొస్తున్న మన ముఖ్యమంత్రి వర్యులు తో మన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు నేను ఆ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఎన్నో జన్మల పుణ్యం అంటూ చెప్పుకొచ్చారు



## తిరుమలలో నవ్వుతూ. "మంత్రి నారా లోకేష్" పోలీసులతో సెటైర్లు

## మాజీ ముఖ్యమంత్రి కి పరదలు అవసరం.. అమ్మ పచ్చని చెట్లు నరకడాలు.. కరెంటు తీయడాలు, మనకు పని లేదమ్మా



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 13 జనసముద్రం న్యూస్ తిరుపతి జిల్లా తిరుమలలో శ్రీవారిని దర్శించుకొనుటకు వచ్చిన మంత్రి వర్యులు నారా లోకేష్ అక్కడకి బందోబస్తుగా వచ్చిన పోలీసులతో, సరదాగా మాకేమీ పరదాలు కట్టొద్దు... అని సెటైర్లు వేయడం జరిగినది. అది విన్న పోలీసులు సరదాగా నవ్వుతూ ఉండిపోయారు, ఇదేనండి మాజీ సీఎంకు పరదాలు కట్టినట్టు, ఇకనుంచి కట్టవద్దు మన ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడే గాని చెట్లను నరక వద్దు, మేము వస్తున్నామని తెలిసి పట్టణాల్లో కరెంటు తీయొద్దు, అంటూ నవ్వుతో చెప్పడం జరిగినది. ఆ మాటలు విన్న బందోబస్తుగా వచ్చిన పోలీసు వారు ఆనందంగా నవ్వుకోవడం జరిగినది వారితో పాటు అక్కడికి వచ్చినటువంటి అభిమానులు భక్తులు కూడా ఆనందంతో సరదాగా నవ్వుకుంటూ ఉండిపోవడం జరిగినది...



## బడిబయట బాలలు పట్టించుకోని అధికారులు

రైల్వే కోడూరు నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జూన్ 13ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ఓబులవారిపల్లె క్రాస్ రోడ్డు నుండి మంగంపేట వరకు రహదారి పక్కన బడి ఈడు పిల్లలు బడి బయట ప్లాస్టిక్ డబ్బాలు సేకరించే కార్యక్రమాలలో ఉన్నారు విద్యను పొందాల్సిన వయసులో బాల కార్మికులుగా బడిబయట రోడ్ల వెంబడి చిత్తు పేపర్లు ప్లాస్టిక్ డబ్బాలను సేకరించుకుంటూ చిల్లర డబ్బులు సంపాదించుకుంటూ బాల్య వయసును బడిబయట నిత్యం బడి ఈడు పిల్లలు బడి బయట తిరుగుతున్న పట్టించుకున్న అధికారులు లేరు ఓబులవారిపల్లి మండలము నందు ఇలాంటి విద్యార్థులు కోకొల్లలు విద్యార్థులను పాఠశాలలో చేర్పించుటకు సంబంధిత అధికార యంత్రాంగం ఓబులవారిపల్లె మండల వ్యాప్తంగా ప్రత్యేక పర్యటన జాతీయ రహదారి వెంబడి మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామాన్ని ప్రత్యేకంగా పర్యటించి బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించుటకు కృషి చేయాలని విద్యావంతులు మేధావులు స్వచ్ఛంద సంస్థలు సేవా ట్రస్టులు ప్రత్యేకంగా మీడియా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు.

# ఎన్డీఏ కూటమిఎమ్మెల్యేలను మర్యాదపూర్వకముగా కలిసిన ద్వారకాతిరుమల మండల టిడిపి నాయకులు అధికారులు





(జనసముద్రం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా గోపాలపురంనియోజకవర్గం ప్రతినిధి ) గోపాలపురం, జూన్ 13 గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజును. కొవ్వూరు.ఎన్ డి ఏ కూటమిఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన ద్వారకాతిరుమల సీనియర్ టిడిపి శ్రేణులు. గోపాలపురం వాణిజ్య విభాగం అధ్యక్షులుఇమ్మడి రత్నాజీ, ఏలూరు జిల్లా సెక్రటరీ కూరాకుల బుజ్జి యాదవ్, గువ్వల మావుళ్ళరావు, బీసీ సెల్ అధ్యక్షులు రేవూరి వెంకటేశ్వరరావు, పాకనాటి సీఎం, ద్వారకాతిరుమల మండలం అధికారులు, నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు . ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుని శాలువాతో సత్కరించి ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని అందించడం జరిగింది. గోపాలపురం ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడుతూ.మీ అందరి సహకారంతోనే ఇంతటి మెజార్టీని ఇచ్చారు మినిస్టర్ ను ఢీకొనడం అంటే ఒక జగన్ను ఢీకొనడమే . నేను గత రెండేళ్లుగా పడుతున్న ఈ కష్టాన్ని మీరు గుర్తించి నన్ను ఇంతటి భారీ మెజార్టీతో గెలిపించడం నన్ను ఎంతగానో సంతోషపరిచింది. రాక్షస పాలనలో ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు కార్యకర్తలు చిన్న సన్నకారు రైతులు పలు రంగాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవడం నేను కల్లారా చూసా. వారందరికీ ఈ ప్రభుత్వంలో తప్పకుండా న్యాయం జరిగేలా నా వంతు కృషి చేస్తాను. ఎన్నికలలో హామీ ఇచ్చి చేతులు దులుపుకునే నాయకులను మీరు చూసుంటారు.కానీ రాసి పెట్టుకోండి ఈ మద్దిపాటి వెంకటరాజు అంటే గోపాలపురం నియోజవర్గానికి శాశ్వత ఎమ్మెల్యేగా నిలవడమే నా కోరిక. అధికారులు ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను నా దృష్టికి తీసుకురావాలి. ఎవరికి ఇటువంటి ఇబ్బందులు లేకుండా సమస్యల పరిష్కారం దిశగా ప్రతి ఒక్క అధికారి అడుగులు వేయాలి . ప్రతి ఇంత కుటుంబంలో పెద్దకొడుకు లా మీ వెన్నంటే ఉంటాను . కుట్ర రాజకీయాలు చేయడం తెలుగుదేశం పార్టీకి తెలియదు. పేదవాడి ఆకలి తీర్చే ప్రభుత్వమే తెలుగుదేశంపార్టీ. త్వరలో నియోజవర్గంలో రోడ్లన్నీ మెరుగుపరుస్తాం అనంత పల్లి లో ఇటుక బట్టీల కుటుంబాలను ఆదుకుంటాం. అందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తాము . వచ్చే నుంచి ఫించని దారులు 4000 రూపాయలు అందుకో బోతున్న ఘన చరిత్ర టిడిపి కే సాధ్యం. అధికారులు పడుతున్న ఇబ్బందులు కూడా నా దృష్టికి వచ్చాయి .వాటిని వీలైనంత త్వరలో పరిష్కరిస్తాం. 2019లో ప్రారంభోత్సవానికి నోచుకోని కొన్ని అభివృద్ధి పనులను మళ్లీ మొదలుపెట్టి వాటిని పూర్తి చేస్తాం శిలాఫలకాలు వేసే బ్యాచ్ మాది కాదు ... మేము చేసే పనులకు మెచ్చి ప్రజలు హారతులు పట్టే బ్యాచ్ మాది బస్టాండ్లను కట్టించిన ఘనత తెలుగుదేశంపార్టీది . 2014 నుంచి 2019 వరకు నియోజవర్గంలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఇంటింటా మరుగుదొడ్లు హౌసింగ్ లోన్లు ఎస్సీ ఎస్టీ బీసీ ఓసీలకు కార్పొరేషన్ లోన్లు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే . మళ్లీ ఆ రోజులు రానే వచ్చాయి . నియోజవర్గంలో ఇప్పటివరకు జరిగిన అవినీతిని బయటకుతీస్తాం . నాగరికతలో రైతన్న ఆదుకోవడం తెలుగుదేశం పార్టీకి వెన్నతో పెట్టిన విద్య . నియోజవర్గంలో చాలా సమస్యలు నా దృష్టికి వచ్చాయి.వాటిని రెండు నుంచి మూడు నెలలు లోపు సమస్యల పరిష్కారం చేస్తాము. చోడవరం నుంచి గుండెపల్లి వెళ్లే రహదారికి అప్పటి.మినిస్టర్ గా ఉన్న తానేటి వనిత రెండు శిలాఫలకాలు వేసి రోడ్డునిర్మాణం చేపట్టలేకపోయారు. వాటిని మేము మళ్ళీ ప్రారంభిస్తాము. పేదలందరికీ సంక్షేమ పథకాలు సూపర్ 6 కచ్చితంగా అమలు దిశగా చర్యలు తీసుకుంటాం. ఎర్ర కాలువను నమ్ముకుని జీవిస్తున్న పెద కుటుంబాలను అండగా ఉంటాం. ఎర్ర కాలువ ఆనుకొని ఉన్న గట్లను మరమ్మతులు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.అని తెలిపారు .



## మంగంపేట వద్ద.. బాంబు డిస్పోజల్ టీం( బీడీ టీం) పోలీస్ వ్యాన్ యాక్సిడెంట్

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 13 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబుల వారి పల్లి మండలం మంగంపేట గ్రామం వద్ద ఎన్ హెచ్ 716 హైవే రోడ్డులా తిరుపతి నుంచి కడపకు వెళుతున్న బీడీ టీం (బాంబు డిస్పోజల్ టీం) పోలీస్ వ్యాను మరియు ట్యాంకర్ యాక్సిడెంట్ జరిగినది.. వీరు తిరుమలకు వచ్చినటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి బందోబస్తుగా వెళ్లి తిరిగి వస్తుండగా ఈ యాక్సిడెంట్ జరిగినది. ఈ యాక్సిడెంట్ జరగడానికి మూల కారణము ఆ విలేజ్ లో నుంచి హైవే రోడ్డు పైకి ఒక ట్రాక్టర్ ఇరువైపులా చూసుకోకుండా హైవే రోడ్డు పైకి రావడం వల్ల ఈ యాక్సిడెంట్ జరిగిందని అక్కడున్న వారు చెప్పుకొచ్చారు, పోలీస్ వెహికల్ లో ఉన్నటువంటి నలగరికి కానిస్టేబుల్ లకు గాయాలవ్వడం వారిని అంబులెన్స్ లో రైల్వే కోడూర్ గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకురావడం.. హాస్పిటల్లో ట్రీట్మెంట్ ఇవ్వడం అందులో ఒక కానిస్టేబుల్ కి పెద్ద దెబ్బలు తగలడం వల్ల వారిని మెరుగైన వైద్యం కోసం మరో హాస్పిటల్ పంపించడం జరిగింది. అని చెప్పుకొచ్చారు యాక్సిడెంట్ జరిగిన విషయం తెలుసుకొని ఓబుల వారి పల్లి పోలీస్ వారు, మరియు సిఐ వారు, రైల్వే కోడూర్ సిఐ బాబు, ఎస్సై డాక్టర్ నాయక్, ఏఆర్ రిసర్వ్ పోలీస్ పెద్దలు హటావుటీనా.. రైల్వే కోడూర్ గవర్నమెంట్ హాస్పిటల్ కి చేరుకొని వారికి మెరుగైన వైద్యం ఇవ్వాలని వైద్యులును కోరడం జరిగినది. మిగిలిన విషయాలు తెలియవలసి ఉంది...



## తిరుమల శ్రీవారి సేవలో సీఎం చంద్రబాబు కుటుంబం

## కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు

జనసముద్రంన్యూస్, జూన్ 13, తిరుమల .ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆయనకు తితిదే జేఈవో గౌతమి, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదపండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటం అందజేశారు. అఖిలాండం వద్ద చంద్రబాబు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. తిరుమల పెద్ద జీయర్ మఠానికి వెళ్లి ఆశీర్వచనం తీసుకున్నారు. చంద్రబాబు వెంట ఆయన సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాంశ్ ఉన్నారు. సీఎంను చూసేందుకు వైకుంఠం క్యూకాంప్లెక్స్ వద్దకు తెదేపా కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివచ్చారు.

## కరెంట్ షాక్ తగిలి పశువుల కాపరి మృతి





జనసముద్రంన్యూస్, జూన్ 13, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం. దుర్గి మండలంలోని శ్యామరాజుపురం గ్రామంలో విద్యుత్ షాక్ తగిలి ఒక పశువుల కాపరి చనిపోయాడు. వివరాల్లోకి వెళ్తే... చనిపోయిన అతను శ్యామరాజుపురం వాసి. పేరు మేకల సురేష్ . తండ్రి పేరు చిన్న పోతురాజు . పశువులు కాయడానికి వెళ్ళగా పొలంలో ఉన్న విద్యుత్ తీగ కాలుకి తగిలి షాక్ కు గురై సురేష్ అక్కడికక్కడే చనిపోయాడు. విషయం తెలుసుకున్న దుర్గి ఎస్సై కోటయ్య సంఘటన స్థలానికి చేరుకొని , ప్రమాదం ఎలా జరిగింది అనే దాని మీద విచారణ చేపట్టామని తెలియజేశారు.





## తిరుమల వెంకన్నను దర్శించుకున్న ఏపీ సీఎం, రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జ్, ఎమ్మెల్యే, చంద్రబాబు నాయుడు, రూపానంద రెడ్డి, శ్రీధర్

రైల్వే కోడూరు నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జూన్ 13 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి హోదాలో ప్రమాణ స్వీకారం అనంతరం మొదటగా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామిని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా .రూపానంద రెడ్డి రైల్వే కోడూరు ఎన్ డి ఏ యువశాసనసభ్యులు ఆరవ శ్రీధర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబముతో కలిసితో కలిసి ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థానం చేరుకొని ప్రత్యేక పూజలు జరిపించి శ్రీవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు పొందారు.



## ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ని కలిసిన దుర్గారావు

జనసముద్రంన్యూస్, జూన్ 13, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.

సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా విజయం సాధించిన నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ని మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్గారావు తో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎంపీ ని కలిసిన వారిలో ఉన్నారు .





# ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు నాయుడు.... సీఎంతో కలిసి అమ్మవారి దర్శనంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జూన్.13.సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో.... ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే రాము సీఎం చంద్రబాబు.... టిడిపి నేతలకు వేద ఆశీర్వచనాలు అందజేసిన.... దేవస్థాన వేద పండితులు. ఆలయ సాంప్రదాయం ప్రకారం సీఎం చంద్రబాబు -భువనేశ్వరి దంపతులను..... శేష వస్త్రాలతో సత్కరించి.... అమ్మవారి ఫోటో.... ప్రసాదాన్ని అందజేసిన దేవాదాయ శాఖ అధికారులు.వెనిగండ్ల రాము కామెంట్స్ నమ్మి గెలిపించిన ప్రజల మేలు కోసం.... మనమందరం కష్టపడాలని చంద్రబాబు అన్నారు. నేటి నుండి రాష్ట్ర ప్రజలకు రామ రాజ్యపాలన అందుతుంది.ప్రజల శ్రేయస్సు.... రాష్ట్ర అభివృద్ధికై కూటమి నేతలందరం కష్టపడతాం.అమ్మవారి కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి...సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి.... మహిమాన్వితమైన శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శించుకోవడం సంతోషకరం. సీఎం చంద్రబాబుతో పాటుగా మంత్రి కొల్లు రవీంద్ర, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, పలువురు టిడిపి నాయకులు అమ్మవారిని దర్శించుకున్న ఉన్నారు.



# మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన... ఎన్డీప కూటమికి శుభాకాంక్షలు తెలియ జెసిన, రాజంపేట పార్లమెంట్ మహిళ ఉపాధ్యక్షురాలు "వాణి వర్మ"

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 13 జన సముద్రం న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు ఉప ముఖ్యమంత్రి , హోంమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మరియు ఐ.టి మరియు పరిశ్రమల శాఖ మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ నారా లోకేష్ గారికి , ఎన్డీయే కూటమిలో ప్రమాణ స్వీకారం చేసిన అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ జేసిన రాజంపేట పార్లమెంట్ టీడీపీ మహిళా ఉపాధ్యక్షురాలు వాణి వర్మ .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాణ స్వీకారానికి నేను కూడా హాజరై నందుకు చాలా సంతోషం గా వుందీ అని , రాష్ట్రం లో కూటమి ప్రభుత్వ ఏర్పటు కోసం మద్దతుగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు వచ్చాయని మంచి భవిష్యత్తు ఉంటుంది అంతే కాదు రాష్ట్రం అన్నీ రంగాలలో అభివృద్ధి జరిగే దిశగా మన ముఖ్యమంత్రి వర్యులు బాబు గారు చూసుకుంటారని తెలిపారు... .

## చిన్న మొత్తాల్లో డిజిటల్ చెల్లింపులకు ప్రోత్సాహం..

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ (యూపీఐ)లో తేలికైన వర్షన్ ఈ యూపీఐ లైట్. ఇది యూజర్లకు వాలెట్ మాదిరిగా పని చేస్తుంది. దీని ద్వారా జరిపే పేమెంట్స్ కోసం 'పిన్' నంబర్ వాడాల్సిన అవసరం లేదు. వాలెట్ మాదిరిగా వాడే 'యూపీఐ లైట్'లో గరిష్టంగా రూ.2000 వరకూ లోడ్ చేయొచ్చు. ఒకరోజు రూ.2000 వరకు మాత్రమే ట్రాన్సాక్షన్స్ నిర్వహించాల్సి ఉంటుంది. గరిష్టంగా ఒకేసారి రూ.500 మాత్రమే చెల్లించడానికి వీలుంది.యూపీఐ లైట్ వినియోగాన్ని మరింత విస్తృత పర్చడానికి ఈ-మ్యాండేట్ విధానం తేవాలని నిర్ణయించినట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. యూపీఐ లైట్‌లో నిర్ధిష్ట పరిమితి కంటే తక్కువ మనీ ఉంటే.. సంబంధిత యూజర్ బ్యాంకు ఖాతా నుంచి ఆటోమేటిక్‌గా సొమ్ము లోడ్ అవుతుంది. అందుకు యూజర్ తన యూపీఐ లైట్ సెట్టింగ్స్ సెట్ చేసుకోవాలి. ఇటీవలి కాలంలో రికరింగ్ పేమెంట్స్‌కు ఈ-మ్యాండేట్ వాడకం పెరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఫాస్టాగ్, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డు (ఎన్సీఎంసీ) వంటి వాటికి ఆటో లోడ్ సౌకర్యం ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు.

# సీఎంఓలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జోన్.13.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం.....సీఎం చంద్రబాబును సత్కరించిన ఎమ్మెల్యే రాము సీఎం హోదాలో ఐదు నిర్ణయాలపై సంతకం చేసిన అనంతరం.... చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే రాము. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ..... శాలువా వేస్తు సీఎం చంద్రబాబుకు గౌరవ సత్కారం చేసిన ఎమ్మెల్యే రాము. ఏపీ చీఫ్ సెక్రటరీ నిరబ్ కుమార్ ప్రసాద్..... మంత్రి కొలుసు పార్థసారథిలతో కొద్దిసేపు ముచ్చటించిన ఎమ్మెల్యే రాము.సీఎంఓ మీడియా పాయింట్ లో ఎమ్మెల్యే రాము కామెంట్స్ నేటి నుంచి పాతాళంలో ఉన్న ఆంధ్ర రాష్ట్ర.... దశా దిశా మారుతుంది. అన్ని వర్గాల ప్రజలు ప్రగతి పథంలో వెళతారు. భావితరాల ఉన్నతికి బాటలు ఏర్పడతాయి.... మెగా డీఎస్సీ పై సంతకం చేయడమే నిదర్శనం. ఎన్నికల ప్రచారంలో చెప్పిన ప్రతి హామీని చంద్రబాబు అమలు చేసి తిరతారు. ఇచ్చిన హామీ మేరకు బాధ్యతలు చేపట్టిన వెంటనే.... ప్రజల మంచి కోసం ఐదు నిర్ణయాలపై సంతకం చేయడం చంద్రబాబు నిబద్ధతకు నిదర్శనం. ఏపీ పునర్ నిర్మాణంలో నేను భాగస్వామ్యం అవుతున్నందుకు గర్విస్తున్నాను.



# బల్క్ డిపాజిట్ పరిమితి 3 కోట్లు

**8వ'సారీ' కీలక వడ్డీరేట్లు యథాతథం**

**ఆర్బీఐ ద్వైమాసిక ద్రవ్యసమీక్షలో నిర్ణయం**

**యూపీఐ లైట్ సేవలు విస్తృతం**

**వృద్ధిరేటు అంచనా 7.2 శాతానికి పెంపు**



ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) బల్క్ ఫిక్స్‌డ్ డిపాజిట్లకున్న పరిమితిని రూ.3 కోట్లకు పెంచింది. శుక్రవారం ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇక్కడ వెల్లడించారు. ఈ క్రమంలోనే ఇప్పటిదాకా రూ.2 కోట్లుగానే ఉన్న బల్క్ ఎఫ్‌డీల పరిమితిని రూ.3 కోట్లకు పెంచినట్టు చెప్పారు. ఈ నిర్ణయం బ్యాంకుల అసెట్ లయబిలిటీ మేనేజ్‌మెంట్‌ను మెరుగుపర్చగలదన్నారు. కాగా, రిటైల్ టర్మ్ డిపాజిట్ల కంటే ఈ బల్క్ ఎఫ్‌డీలపై వడ్డీరేట్లు కాస్త ఎక్కువగా ఉంటాయి. ఆయా బ్యాంకులు ఈ డిపాజిట్లపై వివిధ రకాల వడ్డీరేట్లను ఆఫర్ చేస్తుంటాయి. దీంతో డిపాజిట్‌దారులకు తాజా నిర్ణయం కలిసి రానున్నది. ఇదిలావుంటే ఇకపై షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు (ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మినహా), స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లోని రూ.2 కోట్లదాకా ఉన్న సింగిల్ రుపీ టర్మ్ డిపాజిట్లు కూడా రిటైల్ ఎఫ్‌డీల్లో భాగమేనని దాస్ వెల్లడించారు.

**6.5 శాతం వద్దే రెపో**

కీలక వడ్డీరేట్లను ఊహించినట్టుగానే వరుసగా ఎనిమిదోసారీ ఆర్బీఐ యథాతథంగానే ఉంచింది. రెపో రేటును 6.50 శాతం వద్దే ఉంచినట్టు గవర్నర్ దాస్ పేర్కొన్నారు. ఆరుగురు సభ్యులున్న మానిటరీ పాలసీ కమిటీలో మెజారిటీ సభ్యులు వడ్డీరేట్లను ఈసారి కూడా ఎక్కడివక్కడే ఉంచాలన్నారు. అయితే గతంతో పోల్చితే మాత్రం వడ్డీరేట్లను తగ్గించాలన్నవారి సంఖ్య పెరిగింది. పోయినసారి సమీక్షలో ఒక్కరే వడ్డీరేట్లను తగ్గించాలనగా, ఈసారి ఇద్దరన్నారు. గోయల్, వర్మ వారిలో ఉన్నారు. గవర్నర్ దాస్‌తోపాటు శశాంక, రాజీవ్, మైఖెల్ వడ్డీరేట్లను అలాగే ఉంచాలన్నారు. దేశ వృద్ధిరేటు బాగుండటంతో వడ్డీరేట్లను ఇకనైనా తగ్గించాలన్న అభిప్రాయాలొస్తున్నాయి. నిరుడు ఫిబ్రవరిలో రెపోరేటును 6.50 శాతానికి పెంచిన విషయం తెలిసిందే.ఈ ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను దేశ జీడీపీ అంచనాను తాజా ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ 7.2 శాతానికి పెంచింది. ఇంతకుముందు ఇది 7 శాతంగానే ఉన్నది. గ్రామీణ ప్రాంతాల్లో పుంజుకున్న డిమాండ్, మెరుగైన వ్యక్తిగత వ్యయ సామర్థ్యం దృష్ట్యానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేసింది. త్రైమాసికాలవారీగా ఏప్రిల్-జూన్‌లో 7.3 శాతం, జూలై-సెప్టెంబర్‌లో 7.2 శాతం, అక్టోబర్-డిసెంబర్‌లో 7.3 శాతం, జనవరి-మార్చిలో 7.2 శాతం గా వృద్ధిరేటు నమోదు కాగలదని ఆర్బీఐ తెలిపింది.

# వడ్డీ రేట్లు యథాతథం

న్యూఢిల్లీ : అధిక వడ్డీ రేట్ల నుంచి ఉపశమనం కోరుకుంటున్న రుణ గ్రహీతలకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మరోసారి నిరాశనే మిగిల్చింది. వరుసగా ఎనిమిదోసారి కూడా వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించింది. గతంలో 2023 ఫిబ్రవరిలో చివరిసారి రెపో రేటును మార్చింది. మూడు రోజుల పాటు సాగిన ఆర్‌బిఐ మానిటరింగ్ పాలసీ కమిటీ (ఎంపిసి) భేటీ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాతో మాట్లాడుతూ.. రెపో రేటు 6.5 శాతంగానే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రెపో రేటును యథాతథంగా ఉంచేందుకు ఆరుగురు ఎంపిసి సభ్యుల్లో నలుగురు అనుకూలంగా ఓటు వేశారన్నారు. ఆర్‌బిఐ 2022 మే నుంచి 2023 ఫిబ్రవరి మధ్య వరుసగా వడ్డీ రేట్లను పెంచింది. ఆరు సార్లలో 2.50 బేసిస్ పాయింట్లు లేదా 2.50 శాతం పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో వడ్డీ, వాయిదా చెల్లింపులు ఎక్కువై రుణాలు భారం అయ్యాయి. ఈ క్రమంలోనే అనేక మంది గృహ, వాహన, వ్యక్తిగత రుణ గ్రహీతలు ఇకనైనా వడ్డీ రేట్లలో తగ్గుదల ఉండొచ్చని ప్రతీ సారి ఆశించిన వారికి భంగపాటే జరుగుతోంది.







## టాటా మోటర్స్

# అల్ట్రోజ్ రేసర్

ముంబై : ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ విభాగాన్ని మరింత బలోపేతం దిశగా అడుగులు వేస్తున్న దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటర్స్.. మార్కెట్లోకి నయా మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అల్ట్రోజ్ రేసర్ పేరుతో విడుదల చేసిన ఈ మాడల్ మూడు రకాల్లో లభించనున్నది. 1.2 టర్బో పెట్రోల్ ఇంజిన్, 6 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో రూపొందించిన ఈ మాడల్‌లో 26 సెంటీమీటర్ల టచ్‌స్క్రీన్, వెంటిలేటెడ్ సీట్లు, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు ఉన్నాయి. ఈ కారు పెట్రోల్ మాన్యువల్, పెట్రోల్ డీసీఏ, డీజిల్, సీఎన్‌జీల్లో లభించనున్నది. వీటిలో ఆర్1 మాడల్ ధర రూ.9.49 లక్షలు, ఆర్ 2 ధర రూ.10.49 లక్షలు, ఆర్3 ధర రూ.10.99 లక్షలుగా నిర్ణయించింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా అల్ట్రోజ్‌కు 2.5 లక్షల కస్టమర్లు ఉన్నారు.

# శాఖహారం 9 శాతం ప్రియం

న్యూఢిల్లీ: శాకహారం భోజనం మరింత ఖరీదు అయ్యింది. ఉల్లి, టమోటా, బంగాళ దుంపల రేట్లు పెరిగిపోవడం వల్ల గడిచిన ఏప్రిల్‌లో శాఖహార భోజనం ప్లేట్ 'వెజ్ థాలీ' వ్యయం 9 శాతం పెరిగిందని క్రిసిల్ ఎంఅండ్ఎ రీసెర్చ్ వెల్లడించింది. మరోవైపు చికెన్ రేట్లు తగ్గడం వల్ల మాంసహార ప్లేట్ ధర దిగివచ్చిందని పేర్కొంది. గతేడాది మేలో మాంసహార థాలీ ధర రూ.59.9గా ఉండగా.. గడిచిన నెలలో రూ.55.9కి తగ్గింది. బ్రాయిలర్ చికెన్ ధరలు 16 శాతం క్షీణించడంతో నాన్ వెజ్ థాలీ ధర తగ్గినట్లు నివేదిక తెలిపింది. క్రిసిల్ రిపోర్ట్ ప్రకారం.. రోటీ, కూరగాయలు, అన్నం, పప్పు, పెరుగు, సలాడ్‌లతో కూడిన వెజ్ థాలీ ధర మే నెలలో నెలలో రూ.27.80కి పెరిగింది. గతేడాది ఇదే నెలలో పెరిగిన రూ.25.5తో పోలిస్తే ఎక్కువ. గడిచిన మే నెలలో టమాటా ధరలు 39 శాతం, బంగాళదుంపలు 41 శాతం, ఉల్లి ధరలు 43 శాతం పెరగడమే వెజ్‌థాలీ ధర పెరగుదలకు కారణం. బియ్యం, పప్పుల ధరలు కూడా వరుసగా 13 శాతం, 21 శాతం చొప్పున ఎగిశాయి. జీలకర్ర, మిర్చి, కూరగాయల నూనె ధరలు వరుసగా 37 శాతం, 25 శాతం, 8 శాతం తగ్గడం కొంత ఉపశమనం కలిగిందని నివేదిక పేర్కొంది.

